క్లుప్తంగా

10వ తేదిలోగా ఈకేవైసీ చేయించుకోండి

బొండపల్లి: పీఎం కిసాన్ యోజన పథకానికి సంబంధించి, రబీ ఈ -క్రాప్‌కు సంబంధించి రైతులు అంతా తప్పనిసరిగా ఈనెల 10వతేది లోగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ పి.వి. మల్లికార్జునరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదిస్తే, అక్కడి సిబ్బంది ఈకేవైసీ చేస్తారని పేర్కొన్నారు.

అవయవదానానికి అంగీకారం



హామీపత్రాలను గోవిందరాజులకు అందజేస్తున్న బాడాం గ్రామస్తులు

మెరకముడిదాం: మండలంలోని బాడాం గ్రామస్తులు, యువత అవయవదానానికి ముందుకు వచ్చారు. చీపురుపల్లి మానవీయత స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు అవయవదానంపై బుధవారం అవగాహన కల్పించారు. తాము మరణించిన తర్వాత తమ శరీరం మట్టిలో కలిసిపోయేకంటే అవయవ దానంచేస్తే మరికొంతమందికి ప్రాణ దానం చేసిన వాళ్లమవుతామని భావించి 60 మంది అవయవదానానికి అంగీకారం తెలిపారు. హామీ పత్రాలపై సంతకాలు చేసి గోవిందరాజులుకు అందజేశారు.

వాన నీటిని ఒడిసి పడదాం



సోక్‌ఫిట్‌లపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ సంతోష్‌కుమార్

బొండపల్లి: వాన నీటిని ఒడిసి పట్టేందుకు మండలంలోని ప్రతి జగనన్న లేఅవుట్‌లో మ్యాజిక్ సోక్ ఫిట్‌లు(ఇంకుడు గుంతలు) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ ఎస్.సంతోష్ కుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులకు సోక్ ఫిట్‌లపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 36 జగనన్న లేఅవుట్లు ఉన్నాయని, ఆయా లే అవుట్లలో వర్షం నీరు నేరుగా భూమిలోకి ఇంకే విధంగా సోక్ ఫిట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆర్థిక సహాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న గోల్డెన్ హార్ట్ ట్రస్ట్ సభ్యులు

వేపాడ: మండల కేంద్రానికి చెందిన గుమ్మడి నాయుడు కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. విశాఖపట్నంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈయన వైద్య ఖర్చుల నిమిత్తం వేపాడకు చెందిన గోల్డెన్ హార్ట్ ట్రస్టు సభ్యులు బుధవారం ఆస్పత్రికి వెళ్లి రూ.16,500 ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్టు సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం



అన్నప్రసాదం వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లిరూరల్: అయ్యప్పస్వామి జన్మ దినం సందర్భంగా మండలంలోని పుర్రేయవలస అయ్యప్ప దీక్షాపీఠం వద్ద రెడ్డిపేటకు చెందిన అయ్యప్పస్వామి సన్నిధానం వారు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు ప్రారంభించారు. గ్రామంతో పాటు చుట్టు పక్క గ్రామాల భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ



సావిత్రీబాయిపూలే విగ్రహావిష్కరణలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండల విద్యావనరుల కేంద్రం వద్ద మండల ఉపాధ్యాయినులు ఏర్పాటు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీలు గుడివాడ శ్రీరాములనాయుడు, జి.వెంకటఅప్పలరాజు, ఉపాధ్యాయిని జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

- ఆసరా సంబరాల్లో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



డ్వాక్రా సంఘాల మహిళలకు చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): మహిళాభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళల ముఖం లో చిరునవ్వు ఉండాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా నిలబడాలి, వారి పిల్లాపాపలు చక్కగా చదువుకోవాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి మహిళల అర్థికాభివృద్ధి కోసం రెండు అడుగులు వేస్తే జగన్‌మోహన్‌రెడ్డి పదడుగులు ముందుకేశారన్నారు. 2014 ఎన్నికల్లో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు, ఆహామీని అమలు చేయకుండా మోసం చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు చేసిన మోసాన్ని మహిళలు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా.. 2019 ఎన్నికల నాటికి డ్వాక్రా సంఘాలకు ఎంత రుణం ఉంటే అంత మొత్తాన్ని నాలుగు విడతల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు మాదిరిగా జగన్ మహిళలను మోసం చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆసరా పేరుతో మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని, నాలుగు విడతే జనవరిలో జమ చేస్తారని చెప్పారు. మహిళలు ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా ఎదగాల నే ఉద్దేశంతో రిజర్వేషన్లు కల్పించి ఉన్నత పదవుల్లో కూర్చోపెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజాసంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్న జగన్‌పై టీడీపీ, కొన్ని రాజకీయపార్టీలు, పత్రికలు, టీవీ ఛానెళ్లు నిత్యం అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారి దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు.



ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

వచ్చే ఎన్నికలు పేదలు, పెత్తందారులకు మధ్యే ...

2024లో జరగబోయే ఎన్నికలు పేదలు,పెత్తందారులకుమధ్యేనని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. పేదల పక్షపాతి జగన్‌ను ఆశీర్వదించాలని, పెత్తందారులకు కొమ్ముకాసే చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో గతంలో ఏ పాంతంలో అభివృద్ధి జరిగిందన్నా, అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి బొత్స సత్యనారాయణ హయాంలో జరిగిందేనని, టీడీపీ చేసిందేమీలేదన్నారు. మళ్లీ సీఎం జగన్ నాయకత్వంలో మంత్రి బొత్స ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి పథంలో కొనసాగుతోందన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని పుర్రేయవలస,వెదుల్లవలస,అచ్యుతాపురంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఏ ర్పాటు చేస్తున్నామని చెప్పారు. 2024 ఎన్నికల సమయానికి ప్రతీ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీటిని అందించి తీరుతామన్నారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులకు వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. డీఆర్డీఏ పీడీ కల్యాణ్‌చక్రవర్తి, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,మాజీఎంపీపీ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు శ్రీరాములనాయుడు, వెంకటప్పలరాజు, తహసీల్దార్ గోవింద్, ఎంపీడీఓ కృష్ణారా వు, స్త్రీనిధి మేనేజర్ ఎర్నాయుడు, వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సీతారామయ్య పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



లక్కవరపుకోట: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు



వేపాడ: నీలకంఠరాజపురంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, తదితరులు



వేపాడ: వల్లంపూడిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న దళితసేవ సేన జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్, తదితరులు



గజపతినగరం: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గ్రంథాలయ పర్యవేక్షకురాలు స్వప్న, అనంతరావు తదితరులు



చీపురుపల్లిరూరల్: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

లక్కవరపుకోట: భారత మాజీ ఉప ప్రధాని, సంస్కరణ కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జ్యోతిరావుపూలే పాఠశాల ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్‌పాత్రో అన్నారు. మండలంలోని జమ్మాదేవిపేట సమీపంలోని జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల బాలికల ఆశ్రమ పాఠశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వేపాడ మండలంలో..

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురం, వల్లంపూడి గ్రామాల్లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం నిర్వహించారు. నీలకంఠరాజపురంలోలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, సర్పంచ్ గొటివాడ దేవీ తదితరులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం, సామాజిక, రాజకీయ హక్కులకోసం జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. వైస్ సర్పంచ్ కండిపల్లినాయుడు, దళిత నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. వల్లంపూడిలో దళితసేవ సేన జిల్లా అధ్యక్షుడు కొమనాపల్లి రవి ప్రసాద్, కె.మహేష్, కొమనాపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక

గజపతినగరం: దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని స్థానిక గ్రంథాలయ పర్యవేక్షకురాలు వై.స్వప్న తెలిపారు. గ్రంథాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ తెలుగు విశ్రాంత ఉపాధ్యాయుడు తవ్వా అనంతరావు, రాకోటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో..

చీపురుపల్లిరూరల్: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పంచాయతీ పాలకులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఎంపీ తనయుడు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీటీసీ జి.రామదాసు, వార్డు మెంబర్లు,నాయకులు శేఖర్, ఎం.శంకరరావు, విష్ణు, కరణం ఆది, రామారావు,మంగళగిరి శ్రీనివాసరావు,దుర్గారావు,ఆదిబాబు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ 97శాతం పూర్తి



మెరకముడిదాం: కిడ్నీ వ్యాధి గ్రస్తుడికి రూ.10 వేల పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ శాంతమ్మ, సచివాలయ కన్వీనర్ వెంకన్న



బొండపల్లి: గొట్లాంలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్, గృహసారథి

బొండపల్లి: మండల వ్యాప్తంగా ఏప్రిల్ నెలకు సంబంధించి సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ 97.63 శాతం పూర్తయిందని ఎంపీడీఓ ఏ. వేదవతి తెలిపారు. మండలంలో 7,986 మంది లబ్ధిదారులు ఉండగా బుధవారం సాయంత్రానికి 7,797 మందికి పింఛన్ పంపిణీ పూర్తయిందని చెప్పారు.

కిడ్నీ బాధితుడికి రూ.10 వేల పింఛన్

మెరకముడిదాం: మండలంలోని శ్యామాయవలస గ్రామానికి చెందిన మండల రామునాయుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. డయాలసిస్ నిమిత్తం ఈయనకు ప్రభుత్వం రూ.10 వేల పింఛన్ మంజూరు చేసింది. పింఛన్ డబ్బులను సర్పంచ్ ఆర్. శాంతమ్మ, సచివాలయ కన్వీనర్ మండల వెంకన్న బుధవారం అందజేశారు.

బిందు సేద్యంతో బహుళ ప్రయోజనాలు



డ్రిప్ పరికరాలను పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ

జామి: బిందుసేద్యం (డ్రిప్ ఇరిగేషన్)తో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ అన్నారు. అలమండ గ్రామంలో రైతు జానకి రామరాజు పొలంలో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ ప్రభుత్వం సన్న,చిన్నకారు రైతులకు 90శాతం రాయితీపై, 5 ఎకరాలు పైబడిన రైతులకు 50 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు అందిస్తున్న ట్లు చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్‌తో నీటి ఆదాతో పాటు, పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. నేరుగా డ్రిప్ ద్వారానే ఎరువులు పంటకు అందించవచ్చని, ఈ విధానంతో రైతులకు సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళదాం..
చేసిన మంచిని చెబుదాం

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు
- 'మా నమ్మకం నువ్వే జగన్- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలపై దిశానిర్దేశం



మెరకముడిదాం: బైరిపురంలో గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లును అందజేస్తున్న నాయకులు



శృంగవరపుకోట: వెంకటరమణపేటలో 'మా నమ్మకం నువ్వే జగన్ 'పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు,తదితరులు



గుర్ల: గృహసారథులకు కిట్లు అందజేస్తున్న నాయకులు



గజపతినగరం రూరల్: గంగచోళ్లపెంటలో గృహ సారథులకు కిట్లు పంపిణీ చేస్తున్న జేసీఎస్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం

శృంగవరపుకోట/లక్కవరపుకోట/ వేపాడ: ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'మా నమ్మకం నువ్వే జగన్', 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అందించిన పథకాలు, చేసిన మంచిని ప్రజలకు చెబుదామని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దిశానిర్దేశం చేశారు. ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో ఎస్.కోట-1,2 సచివాలయాల పరిధి గృహసారథులతో, మండలంలోని వెంకట రమణపేట లో, ఎల్.కోట మండలంలోని జమ్మాదేవిపేట, కిత్తన్నపేట, పోతంపేట, చందులూరు, లచ్చింపేట, వేపాడ మండలంలోని సోంపురం, బానాది, బల్లంకి, కుమ్మప ల్లి గ్రామాల్లో గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, వాటి వల్ల పొందిన లబ్ధిని సమగ్రంగా చెప్పాలని సూచించారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లు పంపిణీ చేశారు. ఎస్.కోట, వెంకటరమణపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఎంపీపీ సోమేశ్వరరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు సుధారాజు, వాకాడ రాంబాబు, బుగత వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ కె.వెంకటరావు, శ్రీనివాసరావు, సర్పంచ్ రామకోటి, ఎంపీటీసీ రామచంద్రరావు, ఆవాల గోపాలకృష్ణ, ఉల్లి శంకర్, సతీష్, ఎల్.కోట మండలంలో నిర్వహించిన సమావేశాల్లో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల కిశోర్, న్యాయవాది తూర్పాటి శివాజీ, వేపాడ మండలంలో నిర్వహించిన సమావేశాల్లో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ బొజంకి శ్రీను, ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మురిపిండి గంగరాజు, కర్రి యశోద పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో...

- కొత్తవలస: దేశపాత్రునిపాలెం,కొత్తవలస సచివాలయం-1 పరిధి గృహసారథులతో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు సమావేశమయ్యారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పార్టీ నాయకులు గొరపల్లి శివ, జేసీఎస్ మండల కన్వీనర్ బొంతల వెంకటరావు పాల్గొన్నారు.
- గంట్యాడ: రామవరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ - జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై గృహసారథులకు ఎంపిపి పీరుబండి హైమావతి దిశానిర్దేశం చేశారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు.జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, సచివాలయాల కన్వీనర్ రామసూర్యం, నరవ, కిత్తుబర్తి సర్పంచ్‌లు పతివాడ భాస్కరావు, రఘుమండ అప్పలనాయుడు, నాయకులు చప్ప చిన్న పాల్గొన్నారు.
- దత్తిరాజేరు: పెదకాద, ఇంగిలాపల్లి గ్రామాల్లో గృహసారథులకు జగనన్నే మాభవిష్యత్ కిట్లను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడు బుధవారం పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీటీసీ నాగిరెడ్డి సత్యం, నాయకులు సామిరెడ్డి ఈశ్వరరావు,కుమార్ నాయుడు పాల్గొన్నారు.
- గజపతినగరం రూరల్: మండలంలోని భూదేవిపేట, దావాలపేట, బూడిపేట, మరుపల్లి,గుడివాడ, గూనాం, తమ్మారాయుడుపేట, గంగచోళ్లపెంట గ్రామాల్లో గృహసారథులకు జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమంపై మండల జేసీఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం సూచనలు చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.
- గుర్ల: తెట్టంగి, పల్లిగండ్రేడు, కొండగండ్రేడు, పకీరుకిట్టాలి, పెద్దబంటుపల్లి సచివాలయ పరిధి గృహసారథులతో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు బుధవారం సమావేశమయ్యారు. జగనన్నే మా భవిష్యత్ కార్యాక్రమాన్ని పక్కాగా చేపట్టాలని సూచించారు. నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, బోళ్ల సుబ్రహ్మణ్యం, తోట తిరుపతిరావు ,కెంగువ మధుసూధనరావు, జమ్ము స్వామినాయుడు పాల్గొన్నారు.
- మెరకముడిదాం: చెల్లాపురం, బైరిపురం, గర్భాం గ్రామాల్లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో మండల జేసీఎస్ కన్వీనర్ కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహణపై దిశానిర్దేశం చేసి కిట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కందులపార్వతి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, పప్పల కృష్ణమూర్తి, సింగారపు రామకృష్ణ, కర్రోతు నాగేశ్వరరావు, కందులమల్లికార్జునరావు, బైరీపురం సర్పంచ్ పప్పల విజయలక్ష్మి పాల్గొన్నారు.
- చీపురుపల్లిరూరల్: మండలంలోని కరకాం, పి.కె.పాలవలస,పెదనడిపల్లి సచివాలయాల పరిధిలో 'జగనన్న నువ్వే మా భవిష్యత్' కార్యక్రమానికి సంబంధించిన కిట్లను గృహసారథులకు మండల నాయకులు పంపిణీ చేశారు. నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు,దన్నాన జనార్దన్ ,ఆయా పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కొత్తవలస: దేశపాత్రునిపాలెంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నాయుడు



గంట్యాడ: గృహసారథులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి



గగగదత్తిరాజేరు: పెదకాదలో గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమేష్‌నాయుడు



చీపురుపల్లిరూరల్: పెదనడిపల్లిలో కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు తదితరులు

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి గ్రామ శ్మశానానికి రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు బుధవారం భూమిపూజ చేశారు. గ్రామం నుంచి గెడ్డ పక్కగా శ్మశానానికి రోడ్డు ఫార్మేషన్‌కు మండల పరిషత్ నిధులు రూ.50వేలు మంజూరు చేశామని చెప్పారు. వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, పంచాయతీరాజ్ జోనల్ కన్వీనర్ ఎం.సత్యనారాయ ణ, సర్పంచ్ గలారి బంగారయ్య, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎం.జగ్గుబాబు, గ్రామపెద్దలు అవగడ్డ వెంకటరావు, చల్లా జగన్, శిరికి అప్పలసత్యనారాయణ, కన్నబాబు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

దత్తిరాజేరు: మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహన యజమానిపై చర్యలు తప్పవని పెదమానాపురం ఎస్ఐ జి.శిరీష హెచ్చరించారు. సంతతోట వద్ద జాతీయ రహదారిపై పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనచోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

7న పురిటిపెంటలో 'జగనన్నే మా భవిష్యత్'

గజపతినగరం: పురిటిపెంటలోని మామిడిబంద కాలనీలో ఈనెల 7వ తేదీన 'జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించనున్న ట్లు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బూడి వెంకటరావు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరవుతారని చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రైతు భరోసాకు ధరఖాస్తు చేసుకోండి

దత్తిరాజేరు: కొత్తగా భూపట్టాలు పొందిన రైతులు వైఎస్సార్ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ అనురాధ బుధవారం ఓప్రకటనలో తెలిపారు. 2023- 24 సంవత్సరానికి సంబంధించి వైఎస్సార్ రైతు భరోసా పోర్టల్‌లో కొత్త రిజిస్ట్రేషన్ పోర్టల్ ప్రారంభమైందని పేర్కొన్నారు. అర్హత ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, వన్‌బీ జెరాక్స్, ఆధార్ కార్డు జెరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫొటో, బ్యాంకు ఖాతా జెరాక్స్‌ను సచివాలయాల్లో వీపీఏలకు అందజేయాలని సూచించారు.